


# వ్యత్యాసం

వీరభద్రరావు పమ్మి కథ

ప్రియమైన సురేఖ !

ఈ ఉత్తరం ఎంత బాధతో, బరువెక్కిన మనసుతో రాస్తున్నాను. జీవితంలో ఎప్పుడైనా నీకిలాంటి ఉత్తరం రాయవలసి వస్తుందని నేను అనుకోలేదు. విభిన్న మనస్తత్వాలు కలిగిన మనిద్దరం ఒకరి అభిప్రాయాలని ఒకరం గౌరవించుకుంటూ బి.ఏ. చదువుకున్న మూడు సంవత్సరాలు ఆనందంగా, హాయిగా హాస్టల్లో ఒకే రూంలో ఉంటూ గడిపాం.

ఆరోజుల్లో నీ అభిప్రాయాలన్నీ ఛాందసంగా, పాత చింతకాయ పచ్చడిలా అనిపించేవి. అయినా నీకున్న అభిప్రాయాల్ని ఖచ్చితంగా జీవితంలో అమలు చేసే నిన్ను చూస్తే ఆశ్చర్యం మాత్రమే కాదు - గౌరవం కూడా కలిగేది.. నీకు పూర్తి వ్యతిరేకమైన భావాలు కలిగిన నన్ను ఎంతో ఆదరంతో, ఆప్యాయతతో చూసేదానివి.

పెళ్ళిళ్ళు చేసుకొని ఎవరి జీవితం ఎటు విసిరితే అటు ఎగిరి వెళ్ళాం - ఈ అయిదేళ్ళలో ఒక్కసారైనా కలవలేక పోయినా - ఎప్పటికప్పుడు నీగురించి తల్చుకుంటూనే ఉన్నాను.

నువ్వు నామనసులో ఒక మంచి జ్ఞాపకంలా, జ్ఞాపకంలో ఓమంచి తళుకులా, తళుకులో ఒక మంచి మెరుపులా మిగిలి పోయావు -

మొన్నటి దాకా !

అవును - మొన్న - నిన్నగాక మొన్న మన స్నేహితురాలు జయశ్రీ కలిసింది. తను నీగురించి చెప్పిన విషయం విన్నాక - ఆమంచి జ్ఞాపకమూ, దానిలోని తళుకు, అందులోని మెరుపు అన్నీ మటు మాయమై పోయాయి.

నీమీద ప్రస్తుతం నాకున్న భావన - ఇదే అని స్పష్టంగా చెప్పలేను గాని పూర్వంలా అది ఆహ్లాదకరమైందీ, ఆనందమయమైందీ మాత్రం కాదు.

నీకు జ్ఞాపకం ఉందా -

వంటినిండా చీరకట్టుకొని, మోచేతుల దాకా జాకెట్‌వేసుకొని నీవు కనబడకుండా చీరకొంగు పైకిలాక్కుని, హిందూ స్త్రీరూపానికి ప్రతిరూపంగా ఉండేదానివి - ఆఖరికి హాస్టల్లో ఆడపిల్లల ముందు కూడా పైట తొలగిపోకుండా జాగ్రత్త పడేదానివి.

నలుగురూ కలిసి అబ్బాయిలను గురించి మాట్లాడుకుంటుంటే ఏదో పనున్నట్టుగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయే దానివి. సెక్స్ గురించి గాని, మనిషి అవయవాల గురించిగాని ఏదైనా టాపిక్ వస్తే మొహంలో అయిష్టత స్పష్టంగా కనిపించ చేసేదానివి.

క్లాసులో తెలుగు లెక్చరర్ మధు చరిత్ర పాఠం చెప్తుంటే దించిన తలెత్తకుండా కూర్చునేదానివి. కాలేజీ ఆవరణలో నడిచి వెడుతుండగా అబ్బాయిలు ఎదురుపడితే వాళ్ళు వదిలిన గాలికూడా నిన్ను తాకడానికి వీల్లేనంత దూరం జరిగి పోయేదానివి.

నేను నీకు పూర్తి వ్యతిరేకంగా ప్రవర్తించేదాన్ని. రకరకాల ఖట్టలేసుకొని, వీలైనంత వరకు పైటవేసుకోకుండా, ఎప్పుడైనా చీరకట్టుకున్నా బొడ్డు కనిపించేటట్టు. వీలైనంత వరకు పైట నిలవకుండా ఉండేటట్టు - కనిపించిన ప్రతి అబ్బాయిని పలకరించో, కవ్వించో, కామెంట్ చేసో - రికామీగా, ఆనందంగా ఉండడానికి ప్రయత్నించేదాన్ని.

నా ప్రవర్తన నీకు నచ్చకపోయినా ఎపుడూ నన్ను పల్లెత్తుమాట అనలేదు. రూంలో మనిద్దరి మధ్య ఏదైనా చర్చ వచ్చినపుడు మాత్రం, మనదేశపు వాతావరణాన్ని, కట్టుబాట్లని, ఆచారాల్ని మనసులో పెట్టుకొని ప్రవర్తించాలని, పైట తొలగిన ఆడది కనిపిస్తే మగాడు పిచ్చివాడౌతాడని, కోరికల విషయంలో మగాడిలో జంతు స్వభావం ఎక్కువగా ఉంటుందని, ఇవన్నీ ఆలోచించే పెద్దలు మనకి, మన వేషధారణకి, మన నడవడికకు, ఓ పద్ధతి పెట్టారని చెప్పినన్ను కన్విన్స్ చెయ్యడానికి ప్రయత్నించే దానివి.

మనం ఫైనలియర్లో ఉండగా నేను జయకర్ అనే ఫ్రెండుకి దగ్గరయ్యాన

అతనితో సినిమాలు, షికార్లు - ఇవన్నీ తెలిసి నువ్వు హడలిపోయే దానివి.

ఆ చనువు, విచ్చలవిడితనం ఎంత దూరం వెడుతుందో, చివరికి అ ఏ ప్రమాదానికి దారితీస్తుందోనని ఆందో నపడిపోయావు.

నాకెందుకనో ఏవిషయమూ వగ్గర దాచాలనిపించేది కాదు. నా భా ల్ని, చర్యల్ని పూర్తిగా వ్యతిరేకించినా మీద నువ్ చూపించే అభిమానానికి మీద కొండంత గౌరవం కలిగేది.

జయకర్‌తో మొట్టమొద సారి అనుభవం కలిగినపుడు - ఆ విషయం ఎంతో ఆనందంగా నీకు చెప్పినపుడు - నీ వె హంలో కనబడ్డ ఆందోళన నాకిప్పటికీ గు ....

ఒంటినిండా అగ్నివస్త్రం కప కుని బతికిన నీకు - మంచుపొరే జీవితం పట్టూ పెనవేసుకుంటున్న నన్ను చూస్తే ఎంత భయంగా ఉండేది. ఆవేళ రాత్రి స్టల్ టెర్రేస్‌మీద కూర్చోబెట్టి జీవితం, ఆ ది - మగాడు, మానవ సంబంధాలు - ఒక మగాడు - ఒక ఆడది కలిసి బతకడ . ఈ విషయాలన్నీ వివరిస్తుంటే నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. ఎందుకం - అంతవరకు నువ్వు పుక్కిటి పుర ాలు చదివి జీర్ణించుకున్న ఛాందసు ాలివి అనుకున్నానే తప్ప - సామాజిక విష యాల మీద నీకింత అవగాహన ఉందనుకో దు.

తర్వాత్తర్వాత నా జీవితా నీ అభిప్రాయాల పునాదుల మీద ని ంచుకోడానికి ప్రయత్నించాను. తాత్కాలి మైన శారీరక సుఖాలకిచ్చే విలువ గ్గించి, శాశ్వతమైన వూనని కానం నికి, హృదయపు స్పందనకి ఉన్నవిలువ ఖుసు కోడానికి ప్రయత్నించాను. హ దయ స్పందనతో కూడిన శారీరకానందం ఎంత గొప్పదో పెళ్ళై - ఒకే మగాడితో వ మేకం అయ్యాక తెల్సుకున్నాను.

చక్కని వివరణ ఇచ్చి నాజీ తాన్ని, నా ఆలోచనల్ని ఒక పంథాలో పెట్టిన నిన్ను ఎప్పుడూ తల్చుకుంటూ - నీపట్ల మ సులో కృతజ్ఞత నింపుకుని నిన్ను ఒక గొప్ప మెరుపులా భావిస్తూ ఇన్నాళ్ళూ ... ....

మొన్న జయశ్రీ నీగురించి ెప్పిన విషయాన్నివిని షాక్ తిన్నాను. మ ేళ్ళ పాటు ఒకమనిషితో కాపురం చేసి ఓ ్లాడు కూడా పుట్ట క అతన్ని వదిలేసి - వయసులో నీకన్నా పెద్దవాడైన మరోమనిషితో కలిసి ఉంటున్నా ని తెల్సి చాలా ఆశ్చర్యమూ, బాధ కలి ాయి. ఆవిషయం తెలిసిన రోజంతా ామనసు మనసులో లేదు. అగ్నివస్త్రం కప్పుకుని సూర్యుణ్ని చేతితో తాకగల ైతికగుణం ఉన్న నువ్విలా ఎందుకు ర్తించావో నాకర్థం కాలేదు.

నీ ో కలిసి ఉంటున్న మనిషి బాగా ధనవంతు ని విన్నాను. కేవలం అతని డబ్బే - అన్ని నైతిక సూత్రాల్ని గాలికి వదిలేసి అ నితో కలిసి ఉండాలన్న కోరికను నీలో ప్రేరే ంచిందా?

నే ంటే - ఆరోజుల్లో వయసు వేడిలో, దగని మనసుతో, బాధ్యతా రాహిత్యంతో, జీవితంపట్ల, ప్రపంచం పట్ల సరైన అవ ాహన లేక అలా ప్రవర్తించాను.

న ్వీనాడు చెడిపోడానికి ఇవేవీ కారణాల కావని నువ్వూ ఒప్పుకుంటావు.

కా ఏవిటిలా -

ఎ దుకలా -

ని ప్పుకి చెదపడుతుందా?

ప ుతుందని ఇదిగో ఇప్పుడే తెల్సింది.

నా ు చాలా అర్థమైందనుకున్న ప్రపంచం దిగో - ఇప్పుడు అర్థం కాకుండా గజిబిజిగా అయిపోయింది.

న వ్వానాడు చెప్పిన నైతిక సూత్రాలు, సాంఘిక ధర్మాలు నవ్వుతూ, వెక్కిరిస్తు ్టుగా అనిపిస్తున్నాయి.

స రేఖా! ఎందుకలా రేఖ దాటి పోయావ్?

నీ

శశిరేఖ.

ప్రియమైన శశిరేఖకి!

నీ ఉత్తరం అందింది.

నాకు ముందుగానే తెలుసు - ఇలాంటి ఉత్తరం నీనుంచి ఎప్పుడో ఒకప్పుడు వస్తుందని -

అ దువల్ల నీ ఉత్తరం నాకు ఆశ్చర్యాన్ని కలిగించలేదు. బాధ కలిగించలేదా - అ అడగొచ్చు.

ని ంగా కలిగించలేదు.

ఎ దుకంటే నేనలా ప్రవర్తించినందుకు నువ్వలా అడిగే హక్కు నీకు



ఉంది. మనదేశంలో మధ్యతరగతి మనుషులకున్న గొప్ప బలహీనత ఇదే -

చెప్పేది వేరు - చేసేది వేరు.

మధ్యతరగతి మనుషులు చెప్పినన్ని నీతి సూత్రాలు ఇంకెవరూ చెప్పరు. ఆచరణకొచ్చేసరికి వీళ్ళు అతిక్రమించినంతగా 'నీతి'ని ఎవరూ అతిక్రమించరు.

నేనారోజుల్లో అలా మాట్లాడేదాన్ని కాబట్టి ముఖ్యంగా నిన్ను అదుపులో పెట్టడానికి ప్రయత్నించే దాన్నికాబట్టి - నా ప్రవర్తనపై నీకు సంజాయిషీ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఇహ అసలు విషయానికొద్దాం.

మన సాంప్రదాయాలనిబట్టి, ఆచారాలనిబట్టి కాలేజీరోజుల్లో అలా ప్రవర్తించేదాన్ని నిజమే - కాని నేను జడురాల్ని కాదు. నాకూ ఆశలు, కోరికలు, మానసిక స్పందనలు అన్నీ ఉండేవి. కళ్ళెదుట కనబడని కాబోయే నాభర్తరూపం మనసుకళ్ళముందు కదిలేది. కవ్వించేది. అనేకానేక ఊహల్తో, ఆశలతో, కోరికలతో పెళ్ళిచేసుకున్నాను. నువ్వైనా నేనైనా చేసుకున్నది కుదిర్చిన సంబంధాలు కాబట్టి - భర్తని అర్థం చేసుకోడానికి వీలైనన్ని విషయాల్లో అతనితో 'సరిపడే మనస్తత్వం' అలవర్చుకోడానికి ప్రయత్నిస్తాం.

నేనూ అదే చేసాను.

కొంచెం లోభగుణం తప్ప మంచివాడే ననిపించాడు. సినిమాల్లోలాగ, నవలల్లోలాగ మాట్లాడకపోయినా నామీద అభిమానం, ఆప్యాయత చూపించేవాడు.

సాధ్యమైనంతవరకు అతని మనస్తత్వానికి నేనే అలవాటు పడాలనుకున్నాను. కొంచెం కూడబెట్టే తత్వం ఉన్నవాడు - ఒకరకంగా మధ్యతరగతి కుటుంబాలకాగుణం మంచిదే కదా అనిపించింది.

ఎప్పుడైనా చిన్నచిన్న భేదాభిప్రాయాలు తప్ప మొత్తంగా మాదాంపత్యం

బాగా ఉందనిపించింది. నే ం తృప్తిగానే బతుకుతున్నాను.

వాళ్ళ స్నేహితులంతా తీసుకుంటున్నారని ఒక ఇంటిస్థలం తీసుకున్నాడు. ఆఫీసులో లోన్ తీసుకొన్ని, ఆయన ఆదాచేసిన డబ్బు కలిపి ఇల్లు కట్టాడు. నాకు చాలా ఆనందంగా, హాయిగా అనిపించింది. ఆయన పొదుపరితనానికి. అప్పుడప్పుడు కొంచెం విసుక్కునేదాన్నని బాధపడ్డాను కూడా!

సొంతదైన చిన్న ఇల్లు ఆయింటి ముందు మొక్కలు, వాటిని పలకరిస్తూ, వాటిమధ్య కూర్చుని ఆకాశంలోని చూస్తూ, కురుస్తున్న వెన్నెల్ని దోసిళ్ళతో పట్టి తాగుతూ -

ఎంత ముచ్చటపడే దాన్నను కున్నావ్.

అచ్చం తండ్రి పోలికలు పుట్టిన మా అబ్బాయిని చూసి ఎంత మురిసిపోయే దాన్ననుకున్నావ్.

అన్నట్టు ఆయనకి లోభి మనస్తత్వం ఉందని చెప్పాను కదూ - ఇల్లు కట్టేటప్పుడు ముందు ప్రహరీగోడకి ఆనుకునేటట్టుగా రెండుషాపులు కట్టారు. అవి అద్దెకిచ్చి డబ్బు సంపాదించాలని అతని ప్రయత్నం. షాపులు కట్టొద్దని చాలా వారించాను. చివరికి పోట్లాడాను. ఆ ఇంటిముందు షాపులుండటం అసహ్యంగా ఉంటుందని, షాపులకొచ్చే జనంతో ఇంట్లో 'ప్రైవేసీ' పోతుందని నా ఆలోచన. పోట్లాడినా ఆయన వినలేదు.

పక్క ఇంటివాడు మున్సిపాలిటీకి ఫిర్యాదు చేసాడు షాపులు కట్టడం ప్లానులో లేదని. వాళ్ళు కూలగొట్టడానికి వచ్చారు.

అక్కడే నాజీవితపు కథ అడ్డం తిరిగిపోయింది. షాపులు కూలగొట్టకుండా ఆపే అధికారం ఉన్నాయన లంచం అక్కర్లేదన్నాడు. ముక్కుకి సూటిగా పోయి నీషాపుల్ని గుద్దేస్తానన్నాడు. మాఆయన మనుషుల బలహీనతలు చదవడంలో మంచి దిట్ట.

ఆ ఆఫీసరుకి రోగిష్టి భార్యవల్ల దాంపత్యసుఖంలేదు. అతనికి ఆసుఖం అందించి, నాశీలం అతన్ని కొల్లగొట్టు కోనిచ్చి షాపులు కూలగొట్టకుండా ఆపించమన్నాడు.

వాదనలు, చర్చలు, తిరస్కారాలు ఏవీ అతనిముందు పని చెయ్యలేదు.

హింస -

శారీరక మానసిక హింస -

హింసపడలేని నేను - నామార్గం ఎన్నుకున్నాను.

ఆఫీసరు దగ్గరకెళ్ళి - తనకిష్టమైతే, తన కభ్యంతరం లేకపోతే, నన్ను నాపిల్లాణ్ణి పోషిస్తానంటే తనతో ఎప్పటికీ ఉండిపోతానని చెప్పాను.

అతను ఆశ్చర్యపడ్డా. అంగీకరించాడు.

షాపులు కూలగొట్టకుండా నాశీలం అడ్డువేయమన్న నామొగుడు - రేపు ఇంకే విషయంలో పదిరూపాయలు కలిసివస్తే మళ్ళీ నన్నే అడ్డువేసుకుంటాడు.

ఎన్నాళ్ళిలా ? ఎంత మందితో

అందుకే అలా నిర్ణయించు కున్నాను.

కొంచెం వయసులో పెద్దవాడైనా

నన్ను అభిమానించి, ప్రేమించి

సంసారమంటే షాపుకాదనే ఆయన దగ్గర నాజీవితం హాయిగా, ఆనందంగా సాగిపోతోంది.

చివరగా ఒక్క విషయం చెప్పనా

నీతి, ధర్మం అన్నవి చిత్రమైన రేఖలు, గుండ్రంగా గీసిన రేఖలు -

అందులో ఇమడగలిగిన వ్యక్తి ఇమడలేని వ్యక్తిని పరిహసిస్తాడు.

ఈరేఖల గిరిలో ఇమడగలగటం, ఇమడలేక పోవటం, అన్నది జీవితం నిర్ణయిస్తుంది.

ఆనాడు కాలేజి రోజుల్లో నువ్వైనా

ఈనాడు సంసార జీవితంలో నేనైనా

- చెయ్యగలిగిందేమీ లేదు.

ఇంతే


ఉంటా

నీ

సుగుణ



# అదే అదే ఉగాది పండుగ



తియ్య తియ్యని పండుగ
చేదు చేదు పండుగ
అదే అదే ఉగాది పండుగ
సరదాల పండుగ
సంబరాలా పండుగ
తీపి, చేదు కలిసిన పండుగ
వచ్చింది వచ్చింది
సంబరాలా తెలుగు పండుగ
అదే అదే ఉగాది పండుగ
తెచ్చింది తెచ్చింది

చిరునవ్వుల చిరుజల్లులు
ఇచ్చింది ఇచ్చింది
ఆనందపు వెల్లువలు
తినమంది తినమంది
మన తెలుగు పచ్చడిని
తిందాం తిందాం,
రుచులు కలిసిన పచ్చడిని
కలిసి మెలిసి జరుపుకుందాం
ఉగాదిని, ఉగాదిని

ఉగాది పండుగని
సరదాలా పండుగ
సంబరాలా పండుగ
అదే అదే ఉగాది పండుగ.

—అపర్ణ